www.eenadupratibha.net

# AP TET

## Paper - I

### Held on 31-07-2011

**TET-111-EM/TM**

**Time : 2 Hours, 30 Minutes** | **Max. Marks : 150**

సమయం : 2 గం॥ 30 ని॥ లు | గరిష్ఠ మార్కులు : 150

**Instructions to the candidates :**

అభ్యర్థులకు సూచనలు :

1. Write your Hall Ticket number in the box provided at the left side of the booklet immediately after receiving the Test Booklet.
   పరీక్షా బుక్‌లెట్‌ను తీసుకొన్న వెంటనే బుక్‌లెట్ ఎడమవైపు భాగంలో ఉన్న బాక్సులో మీ హాల్ టికెట్ నెంబరు రాయాలి.
2. Check whether the Test Booklet contains as many pages as are printed on the top of this page.
   ఈ పేజీ పై భాగంలో ముద్రించిన విధంగా పరీక్షా బుక్‌లెట్‌లో అన్ని పేజీలు ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలి.
3. Check whether all pages are printed properly. Do not remove any pages from the Test Booklet.
   పరీక్షా బుక్‌లెట్‌లోని అన్ని పేజీల్లో ముద్రణ సరిగా ఉందో లేదో సరిచూసుకోవాలి. పరీక్షా బుక్‌లెట్ లోని ఏ ఒక్క పేజీని తీసివేయకూడదు.
4. Indicate your answers in the given OMR answer sheet only. Read the instructions given on both sides of the OMR answer sheet and follow them accordingly. Do not write the answers in the Test Booklet.
   మీ సమాధానాలు ఇచ్చిన OMR సమాధాన పత్రంలోనే గుర్తించాలి. OMR సమాధాన పత్రానికి ఇరువైపులా ఇచ్చిన సూచనలను చదివి అనుగుణంగా పాటించాలి. పరీక్షా బుక్‌లెట్‌లో సమాధానాలు రాయకూడదు.
5. This Test Booklet consists of 150 multiple choice questions. Answer all questions. Each question carries one (1) mark only.
   ఈ పరీక్షా బుక్‌లెట్‌లో 150 బహుళైచ్ఛిక ప్రశ్నలున్నాయి. అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు (1) మాత్రమే ఉంటుంది.
6. Do not do any rough work in the Test Booklet. Use only the white paper provided at the end of the question booklet for rough work.
   పరీక్షా బుక్‌లెట్‌లో ఎలాంటి చిత్తు పని చేయకూడదు. పరీక్షా బుక్‌లెట్ చివరలో ఇచ్చిన తెల్ల కాగితాన్ని మాత్రమే చిత్తు పనికై వినియోగించాలి.
7. After completion of the examination, hand over the OMR answer sheet to the Hall Superintendent without fail.
   పరీక్ష పూర్తి అయిన వెంటనే OMR సమాధాన పత్రాన్ని హాలు సూపరింటెండెంట్‌కు తప్పని సరిగా అందజేయాలి.
8. Candidate will not be permitted to leave the examination hall till the completion of the stipulated examination time.
   నిర్దేశించిన పరీక్షా సమయం పూర్తి కాకుండా పరీక్షా గదిని విడిచి వెళ్ళేందుకు అభ్యర్థిని అనుమతించరు.

www.eenadupratibha.net



## PART-I
## CHILD DEVELOPMENT AND PEDAGOGY

1. One of the following teacher strategies is likely to have the most positive influence on the social development of nine-year-old students.

   (1) Emphasizing cooperative rather than competitive student activities

   (2) Providing opportunities for students to express their feelings freely during class activities

   (3) Balancing student-led and teacher-led class activities

   (4) Offering encouragement to students during challenging or frustrating activities

   క్రింది వానిలో తొమ్మిది సంవత్సరాల వయస్సు గల విద్యార్థుల సాంఘిక వికాసం పై అనుకూల ప్రభావం వేయుటకు ఎక్కువ అవకాశం గల ఉపాధ్యాయ వ్యూహం.

   (1) సహకార భావమే గాని పోటీతత్వం లేని విద్యార్థి కృత్యాలను ఉద్ఘాటించడం

   (2) విద్యార్థులకు తరగతి కృత్యాల సమయంలో వారి భావాలను స్వేచ్ఛగా వ్యక్తపరిచే అవకాశాలను కలిగించడం

   (3) విద్యార్థుల నాయకత్వ మరియు ఉపాధ్యాయ నాయకత్వ తరగతి కృత్యాల మధ్య సమతుల్యతను ఏర్పరచుట

   (4) సవాలు లేదా నిరాశ పూరితమైన కృత్యాలను చేయుటకు విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందించుట

2. Most human characteristics are the result of many genes working in combination. This is referred to as

   (1) polygenic

   (2) chromosomal

   (3) dominant

   (4) recessive

   చాలావరకు మానవ లక్షణాలు అనేక జన్యువులు కలిసి పనిచేయుట ద్వారా ఏర్పడతాయి. దీనిని ఈ విధంగా అంటారు.

   (1) బహుజన్యత్వం

   (2) క్రోమోజోముల

   (3) ప్రభావక

   (4) అప్రభావక

3. One of the following is not a part of the definition of intelligence.

   (1) Ability to use resources effectively

   (2) Ability to be creative

   (3) Ability to solve problems

   (4) Ability to adapt

   ఈ క్రింది వానిలో ప్రజ్ఞ నిర్వచనంలో భాగము కానిది

   (1) వనరులను సమర్థవంతంగా ఉపయోగించ గలిగే సామర్థ్యం

   (2) సృజనాత్మకంగా ఉండగలిగే సామర్థ్యం

   (3) సమస్యలను పరిష్కరించ గలుగు సామర్థ్యం

   (4) అనుగుణ్యతా సామర్థ్యం

www.eenadupratibha.net



4. The aim of teaching English as per NCF-2005 is the creation of
(1) english only
(2) multilingualism
(3) bilingualism
(4) unilingualism

NCF-2005 ప్రకారము ఆంగ్లభాష బోధనోద్దేశము దీనిని నిర్మించుట
(1) ఆంగ్లం మాత్రమే
(2) బహుభాషా వాదము
(3) ద్విభాషా వాదము
(4) ఏకభాషా వాదము

5. Puberty
(1) involves a growth spurt of 1 to 2 years during which boys grow taller than girls
(2) is the period of growth and hormonal changes that leads to sexual maturity
(3) occurs earlier for boys than for girls
(4) is the same as adolescence

యౌవనారంభ దశ
(1) బాలికల కంటె బాలురు పొడవుగా కనిపించు హఠాత్తు పెరుగుదల సంభవించే 1 నుండి 2 సంవత్సరాల కాలం
(2) లైంగిక పరిణతికి దారి తీసే పెరుగుదల, హార్మోనుల మార్పు దశ
(3) బాలికలలో కంటె ముందుగ బాలురలలో కలుగును
(4) కౌమార దశ మాదిరిది

6. One of the following is not important in modelling behavior, as described by Bandura.
(1) attributes of the observer
(2) classical conditioning
(3) characteristics of the model
(4) consequences of imitating behavior

బండూర ప్రకారం, ఈ క్రింది వానిలో ప్రవర్తనా నమూనాలో ముఖ్యము కానిది
(1) పరిశీలకుల లక్షణాలు
(2) సాంప్రదాయక నిబంధనం
(3) నమూనా లక్షణాలు
(4) అనుకరణ ప్రవర్తన యొక్క పర్యవసానాలు

7. One of the following psychologists wrote the book 'Principles of Gestalt Psychology'.
(1) Max Wertheimer
(2) Kurt Kuffka
(3) Wolfgang and Kohler
(4) Carl Jung

ఈ క్రింది మనోవిజ్ఞాన శాస్త్రజ్ఞులలో "ప్రిన్సిపల్స్ ఆఫ్ గెస్టాల్ట్ సైకాలజీ" అనే పుస్తకాన్ని రచించిన వారు.
(1) మాక్స్ వర్దీమయర్
(2) కర్ట్ కోఫ్కా
(3) ఓల్ఫ్‌గాంగ్ & కోహ్లర్
(4) కార్ల్ యూంగ్



www.eenadupratibha.net

www.eenadupratibha.net



8. Consequences that discourage repetition of a particular behavior are called ........
(1) negative reinforcement
(2) positive reinforcement
(3) extinction
(4) operant conditioning

ఒక ప్రత్యేక ప్రవర్తన పునరావృతం కాకుండా నిరుత్సాహ పరిచే పర్యవసానాలను ఇలా అంటారు.
(1) ప్రతికూల పునర్బలనం
(2) అనుకూల పునర్బలనం
(3) విరమణ
(4) కార్యసాధక నిబంధనము

9. One of the following learner-centered principles a teacher would consider if one of his or her students had a learning disability is
(1) learning and diversity
(2) individual differences in learning
(3) strategic thinking
(4) construction of knowledge

విద్యార్థులలో ఎవరికైనా ఒకరికి అభ్యసన వైకల్యం ఉన్నట్లయితే ఈ క్రింది విద్యార్థి కేంద్రీకృత సూత్రాలలో ఉపాధ్యాయుడు పరిగణించ వలసినది.
(1) అభ్యసనం, భిన్నత్వం
(2) అభ్యసనంలో నున్న వైయక్తిక భేదాలు
(3) వ్యూహాత్మక ఆలోచన
(4) జ్ఞాన నిర్మాణం

10. A teacher can best help students develop a positive self-concept by creating a learning environment that emphasizes
(1) instructional activities with social interaction as a key component
(2) concrete reinforcement for the achievement of performance goals
(3) opportunities to learn with peers achieving at similar levels
(4) individual progress and reflective thinking

వీటిని నొక్కి చెప్పే అభ్యసన పరిసరాలను కలిగించడం ద్వారా విద్యార్థులకు అనుకూల ఆత్మ భావనను పెంపొందించు కొనుటలో ఉపాధ్యాయుడు సహాయ పడవచ్చు
(1) సాంఘిక పరస్పర చర్య కీలకంగా ఉండే బోధనా కృత్యాలు
(2) నిష్పాదన లక్ష్యాలను సాధించే మూర్త పునర్బలనం
(3) ఒకే స్థాయి సాధన కలిగే విద్యార్థులతో అభ్యసించు అవకాశాలు
(4) వైయక్తిక ప్రగతి మరియు మననశీల చింతన

www.eenadupratibha.net



11. Piaget's theory of cognitive development is essentially about

(1) problems in sensorimotor development
(2) therapeutic procedures to correct incorrect cognitions
(3) the development of the ability to think
(4) the influence of the social world on the growing child

పియాజే యొక్క సంజ్ఞానాత్మక సిద్ధాంతం ప్రధానంగా దీనికి సంబంధించినది

(1) జ్ఞానేంద్రియ చలనాత్మక వికాసములోని సమస్యలు
(2) సరికాని సంజ్ఞానాలను సరిచేయు చికిత్సాత్మక పద్ధతులు
(3) ఆలోచించే సామర్థ్యాభివృద్ధి
(4) పెరిగే శిశువుపై సామాజిక ప్రపంచ ప్రభావం

12. This sense of the newborn is fully developed at birth.

(1) touch
(2) smell
(3) vision
(4) hearing

పుట్టిననాటికే ఈ జ్ఞానేంద్రియం పూర్తిగా అభివృద్ధి చెందిఉంటుంది.

(1) స్పర్శ
(2) వాసన
(3) చూపు
(4) వినికిడి

13. Behavior modification is an example of one of the following treatment methods that ........

(1) enables the individual to modify the behavior of others
(2) enables the individual to analyze the behavior of others
(3) enables the individuals to explore their childhood behaviors
(4) enables the individual to unlearn maladaptive behaviors and emotions

ఈ క్రింది చికిత్స పద్ధతులలో ప్రవర్తనా మార్పుకు ఉదాహరణ ..............

(1) ఇతరుల ప్రవర్తనను వ్యక్తి మార్పు చేయగలుగునట్లు చేయుట
(2) ఇతరుల ప్రవర్తనను వ్యక్తి విశ్లేషించ గలుగునట్లు చేయుట
(3) తన బాల్య ప్రవర్తనలను వ్యక్తులు అన్వేషించేటట్లు చేయగలుగుట
(4) సర్దుబాటుకాని ప్రవర్తనలు, ఉద్వేగాలను వ్యక్తి అనభ్యసించునట్లు చేయుట

www.eenadupratibha.net



14. A child who says it is wrong to steal because she might get caught would be in Kohlberg's stage of ..............

(1) authority and social order maintaining morality (stage 4)
(2) "good boy" or 'good girl' morality (stage 3)
(3) instrumental hedonism (stage 2)
(4) punishment and obedience orientation (stage 1)

కోహల్‌బర్గ్ ప్రతిపాదించిన ఈ దశలో శిశువు దొరికి పోతాననే ఉద్దేశ్యంగా 'దొంగతనం చేయుట తప్పు' అని చెప్తుతాడు.

(1) అధికారం, సాంఘిక క్రమాన్ని, పాటించేనీతి (దశ 4)
(2) మంచి బాలుడు లేదా మంచి బాలిక అనే నైతికత (దశ 3)
(3) సాధనోపయోగ సుఖవాదము (దశ 2)
(4) శిక్ష, విధేయత (దశ 1)

15. This theorist hypothesized that children are born with a language acquisition device.

(1) Vygotsky
(2) Chomsky
(3) Piaget
(4) Koffka

పిల్లల్లో పుట్టుకతో భాషను ఆర్జించే ఉపకరణము ఉండునని పరికల్పన చేసిన సిద్ధాంత కర్త

(1) వైగాట్స్కీ
(2) ఛామ్‌స్కీ
(3) పియాజె
(4) కోఫ్కా

16. The distribution of IQ scores

(1) falls off abruptly above 100
(2) reveals a difference in the average for men and women
(3) shows that most people score between 80 and 100
(4) is approximately normal or bell-shaped

ప్రజ్ఞాలబ్ధి గణనల విస్తరణ

(1) 100 తరువాత హఠాత్తుగా పడిపోతుంది
(2) స్త్రీ పురుషుల మధ్య సగటులో తేడాలను తెలుపుతుంది
(3) చాలామంది 80-100 మధ్య ఉంటారని తెలుపుతుంది
(4) సుమారు సాధారణ లేదా గంట ఆకారము

17. A teacher in a classroom has assigned the work to students based on their abilities. Here, the teacher has considered

(1) achievement
(2) individual differences
(3) family background
(4) interests

ఉపాధ్యాయుడు తన తరగతి గదిలో విద్యార్థుల సామర్థ్యాన్ని బట్టి పనిని ఇచ్చాడు. ఇక్కడ ఉపాధ్యాయుడు పరిగణించినది.

(1) సాధన
(2) వైయక్తిక భేదాలు
(3) కుటుంబ నేపథ్యం
(4) ఆసక్తులు

www.eenadupratibha.net



18. One of the following specialities in psychology provides diagnosis and treatment for less serious mental problems such as adjustment disorders.

(1) experimental psychology
(2) personality psychology
(3) counselling psychology
(4) developmental psychology

ఈ క్రింది మనోవిజ్ఞానశాస్త్ర రంగాలలో సర్దుబాటు సమస్యల లాంటి తక్కువ స్థాయిలో గల మానసిక సమస్యలను నిర్ధారించి తగిన చికిత్స నందించేది

(1) ప్రయోగ మనోవిజ్ఞానశాస్త్రం
(2) మూర్తిమత్వ మనోవిజ్ఞానశాస్త్రం
(3) మంత్రణ మనోవిజ్ఞానశాస్త్రం
(4) వికాస మనోవిజ్ఞానశాస్త్రం

19. This can enhance memory.

(1) rehearsing
(2) rote memorization
(3) staying awake for as long as possible after studying
(4) massed practice

స్మృతిని పెంపొందించేది

(1) రిహార్సలు
(2) బట్టీస్మృతి
(3) చదివిన తదుపరి వీలైనంత సేపు మెలకువగా ఉండుట
(4) నిర్విరామ అభ్యాసము

20. This perspective focuses on free will and self-actualization.

(1) humanism
(2) cognitive psychology
(3) behaviorism
(4) psychoanalysis

స్వేచ్ఛా పూరిత ఇచ్ఛ, ఆత్మ ప్రస్థాపనపై కేంద్రీకరించే ఉపగమనము

(1) మానవతా వాదం
(2) సంజ్ఞానాత్మక మనోవిజ్ఞాన శాస్త్రం
(3) ప్రవర్తనా వాదము
(4) మనో విశ్లేషణ

21. A child has been classically conditioned to fear a white rat. If the child also shows fear when shown a white rabbit, this is called

(1) stimulus differentiation
(2) stimulus identification
(3) stimulus discrimination
(4) stimulus generalization

శిశువును తెల్లని ఎలుకకు భయపడేట్లు సాంప్రదాయిక నిబంధనతో చేశారు. ఒక వేళ ఆ శిశువు తెల్లని కుందేలును చూసి కూడా భయపడిన అది

(1) ఉద్దీపన – విభేదీకరించుట
(2) ఉద్దీపన – గుర్తించుట
(3) ఉద్దీపన – విచక్షణ
(4) ఉద్దీపన – సాధారణీకరణం

www.eenadupratibha.net



22. Sociocultural theory was proposed by
(1) Rogers
(2) Bruner
(3) Vygotsky
(4) Bandura

సాంఘిక సాంస్కృతిక సిద్ధాంతమును ప్రతిపాదించిన వారు
(1) రోజర్స్
(2) బ్రూనర్
(3) వైగాట్స్కీ
(4) బందూర

23. Learning is best defined as
(1) any change in behavior caused by punishment
(2) a permanent change in behavior due to physical development
(3) a relatively permanent change in behavior due to experience
(4) any change in behavior

అభ్యసనానికి ఇది మంచి నిర్వచనం
(1) శిక్ష ద్వారా ప్రవర్తనలో కలుగు ఏదేని మార్పు
(2) శారీరకాభివృద్ధి ద్వారా ప్రవర్తనలో కలుగు శాశ్వతమైన మార్పు
(3) అనుభవము ద్వారా ప్రవర్తనలో కలుగు దాదాపు శాశ్వతమైన మార్పు
(4) ప్రవర్తనలో ఏదేని మార్పు

24. Intrinsic motivation relates to
(1) high extrinsic motivation
(2) obvious external factors controlling behavior
(3) no obvious external reward for one's behavior
(4) obligations or approval

అంతర్గత ప్రేరణ దీని సంబంధమైనది
(1) అధిక బహిర్గత ప్రేరణ
(2) ప్రవర్తనను నియంత్రించే స్పష్టమైన బహిర్గత కారకాలు
(3) వ్యక్తి ప్రవర్తనకు స్పష్టమైన బహిర్గత బహుమానము లేకపోవడం
(4) అనివార్యం లేదా సమ్మతి

25. One of the following statements about objectives is not true.
(1) an objective describes the lesson focus and direction
(2) an objective describes how to get to the outcome
(3) an objective describes where we want students to go
(4) an objective describes a learning outcome

లక్ష్యాలకు సంబంధించి ఈ క్రింది వాక్యాలలో సరికానిది
(1) లక్ష్యము పాఠ్యాంశ కేంద్రీకరణను మరియు దిశను సూచిస్తుంది
(2) లక్ష్యము ఫలితాన్ని ఎలా సాధించాలో వర్ణిస్తుంది
(3) లక్ష్యము విద్యార్థులు చేరుకొనవలసిన గమ్యాన్ని సూచిస్తుంది
(4) లక్ష్యము అభ్యసన ఫలితాలను వర్ణిస్తుంది

www.eenadupratibha.net



26. Purpose of school guidance and counselling programme is to deal with
(1) educational problems
(2) vocational problems
(3) personal problems
(4) development of students
పాఠశాల మార్గదర్శకత్వం – మంత్రణం కార్యక్రమం యొక్క ప్రయోజనము దీనితో వ్యవహరించుట
(1) విద్యావిషయక సమస్యలు
(2) వృత్తిపర సమస్యలు
(3) వ్యక్తిగత సమస్యలు
(4) విద్యార్థుల వికాసం

27. A teacher in heterogeneous third-grade classroom wants to create an environment that encourages all students to develop a positive attitude about education. One of the following strategies is most likely to help the teacher achieve this goal.
(1) using concrete reinforcers to improve students' performance
(2) emphasizing long-term benefits of high achievement to the students
(3) highlighting students' progress and growing competence as learners
(4) praising the students' work that meets high performance standards
వివిధ నేపథ్యాలు గల విద్యార్థులున్న మూడవ తరగతిలో ఉపాధ్యాయుడు విద్య పట్ల అనుకూల వైఖరిని పెంపొందించుటకు ప్రోత్సహించే అనువైన పరిసరాన్ని కలిగించాలనుకుంటాడు. ఈ లక్ష్యాన్ని సాధించుటలో ఉపాధ్యాయునికి క్రిందివానిలో ఒక వ్యూహం ఎక్కువగా తోడ్పడే అవకాశం కలదు.
(1) విద్యార్థుల నిష్పాదనను మెరుగు పరచుటకు మూర్త పునర్బలాలను ఉపయోగించడం
(2) విద్యార్థులకు అధిక సాధన యొక్క దీర్ఘకాల లాభాలను ఉద్ఘాటించడం
(3) విద్యార్థుల ప్రగతి మరియు అభ్యాసకులుగా వారిలో పెరిగే సమర్థతను నొక్కి చెప్పడం
(4) అధిక నిష్పాదన ప్రమాణాలకు సరిపోయే విధంగా విద్యార్థుల పనిని పొగడడం

28. According to Montessori, this sets the tune of development and the creation of self.
(1) The body
(2) The mind
(3) The soul
(4) Adults
మాంటిస్సోరి ప్రకారం వికాస మార్గాన్ని, ఆత్మభావన ఏర్పాటును నిశ్చయించునది.
(1) శరీరం
(2) మనస్సు
(3) ఆత్మ
(4) పెద్దవారు

29. The direction of the development of a child is
(1) vertical
(2) horizontal
(3) cephalo-caudal and proximo-distal
(4) unpredictable
శిశువు వికాసదిశ
(1) నిలువుగా ఉంటుంది
(2) అడ్డంగా ఉంటుంది
(3) శిరఃపాదాభిముఖంగా మరియు సమీప దూరస్థంగా ఉంటుంది
(4) ప్రాగుక్తీకరించలేము

30. According to the Right to Education Act, 2009 students should be provided with
(1) a teacher by the choice of the students
(2) a supportive teacher
(3) any literate
(4) a trained teacher
2009 విద్యా హక్కు చట్టం ప్రకారం విద్యార్థులకు సమకూర్చవలసినది
(1) విద్యార్థులు కోరిన ఉపాధ్యాయుడు
(2) సహాయక ఉపాధ్యాయుడు
(3) ఎవరైన అక్షరాస్యుడు
(4) శిక్షణ పొందిన ఉపాధ్యాయుడు

www.eenadupratibha.net



## PART-II
## LANGUAGE - I : TELUGU

31. ఆనంద్ రవికి ఆర్థిక సాయంచేశాడు. ఈ వాక్యంలోని క్రియను భవిష్యత్కాలములోనికి మార్చి ఇలా రాయవచ్చు.

(1) ఆనంద్ రవికి ఆర్థిక సాయం చేయ్యడు.

(2) ఆనంద్ రవికి ఆర్థిక సాయం చేయలేదు.

(3) ఆనంద్ రవికి ఆర్థిక సాయం చేస్తాడు.

(4) ఆనంద్ రవికి ఆర్థిక సాయం చేస్తున్నాడు.

32. 'ఆలు' అనేమాట ఒకప్పుడు ఈ అర్థంలో వాడబడేది.

(1) స్త్రీ

(2) శిశువు

(3) తల్లి

(4) రాణి

33. 'గోయి' శబ్దము యొక్క బహువచన రూపము గోతులు. ఈ బహువచన రూపము ఏర్పడుటకు గోయి శబ్దము యొక్క చివరి వర్ణము నకు వచ్చిన ఉపవిభక్తి.

(1) ఉ

(2) టి

(3) ఇ

(4) తి

34. 'కరి మ్రింగిన వెలగపండు' ఈ సామెతలో 'కరి' అనగా

(1) మొసలి

(2) పేయి

(3) పిడుపురుగు

(4) ఏనుగు

35. అనంత లక్ష్మమ్మ, బూర్గుల రామకృష్ణా రావు గారి కళత్రము'. ఈ వాక్యములో 'కళత్రము' అనుశబ్దం

(1) త్రిలింగము

(2) స్త్రీ బోధకం

(3) పురుష బోధకం

(4) పుంలింగము

36. 'దుర్గము' అనేపదానికి వ్యుత్పత్త్యర్థము

(1) చెట్లు చేమలచే ఆవరింపబడినది

(2) ప్రయాసముచే పొందదగినది

(3) దుర్గతిని పొందజేయునది

(4) క్లేశముచే నెఱుంగ దగినది

www.eenadupratibha.net



**(37 - 42) :** కింది పేరాలను చదవండి. **37** నుండి **42** ప్రశ్నలకు సరియైన సమాధానాలను గుర్తించండి.

వాడుక భాష ఆవశ్యకత గురించి అది ఉద్యమ రూపంలో మొదలవడానికి సుమారు ఒక దశాబ్దం ముందర, కన్యాశుల్కం పీఠికలో గురజాడ దానికి గట్టి ప్రాతిపదికను వేశారు. రెండో కూర్పు పీఠికలో ఆ ఉద్యమం విజయాన్ని (కన్యాశుల్కం తెలుగు సాహిత్య చరిత్రలో మహత్తర ఘటనగా మెప్పు పొందడాన్ని) వివరించారు. గ్రాంథిక భాషా వాదులతో వాదోపవాదాల్లో, గిడుగు రామమూర్తితో కలిసి పత్రికల్లో, సభల్లో, మద్రాసు విశ్వవిద్యాలయంలో తలమునకలుగా నిమగ్నులయ్యారు. నిరాధారాలుగా, ఊహా కల్పితాలుగా ఉన్న ఇతివృత్తాల అలవాటును, పాండిత్యం లేని సామాన్యులకు అంతుపట్టని గ్రాంథిక భాషా అలవాటును తిరుగులేని వాదనాబలంతోనూ, అందమైన రచనలతోనూ, దురభ్యాసాలుగా నిరూపించి నూతన భాషా సాహిత్యాలను స్థాపించారు.

గురజాడ ఆరాటమంతా మంచిని పెంచడం కోసం, ఈసురోమనిపడివుండే మనుషులకోసం. మనుషులు ఈసురోమంటూ వుంటే దేశం ఎలా బాగు పడుతుందని ఆయన అడుగుతున్నారు. దేశం బాగు పడాలంటే, ఇటువంటి మనుషులు సుఖపడాలి, బాగుపడాలి. అందుకోసం, ఉత్పత్తిని పెంచి విదేశీ సరుకులకు బదులుగా, స్వదేశీ సరుకులు దేశంలో నింపాలి.

**37.** 'పీఠిక' అనగా

(1) గ్రంథానికి మొదట్లో పాఠకుల అభిప్రాయాలు తెలుపుతూ రాసే అంశం

(2) గ్రంథానికి మొదట్లో రాసే కవి చరిత్ర

(3) గ్రంథానికి మొదట్లో ఇచ్చే కఠినపదాల అర్థాల పట్టిక

(4) గ్రంథానికి మొదట్లో దాని పుట్టు పూర్వోత్తరాలు తెలుపుతూ రాసే వివరణ

**38.** 'తలమునకలు' అనే జాతీయం ఈ అర్థంలో వాడబడుతుంది.

(1) తన శక్తి లేకుండ

(2) తన శక్తి మీఱునట్లు

(3) తన శక్తికి తక్కువ

(4) తన తల మునుగునట్లు

**39.** 'కన్యాశుల్కం' నాటక రచయిత

(1) చిలకమర్తి లక్ష్మీనరసింహం

(2) గురజాడ అప్పారావు

(3) గిడుగు రామమూర్తి

(4) కందుకూరి వీరేశలింగం

**40.** 'ఇతివృత్తం' అనగా

(1) శైలి

(2) రూపం

(3) విషయం

(4) పాత్ర

**41.** గురజాడ స్వదేశీ సరుకులను దేశంలో నింపాలనడంలో ఉద్దేశ్యం

(1) స్వదేశం గొప్పను తెలియ జేయడానికి

(2) విదేశం బాగు పడటానికి

(3) స్వదేశం బాగు పడటానికి

(4) విదేశీయులను ద్వేషించడానికి

**42.** పాండిత్యం లేని సామాన్యులకు అంతుపట్టని భాష

(1) ప్రామాణిక భాష

(2) మాండలిక భాష

(3) గ్రాంథిక భాష

(4) వాడుక భాష

www.eenadupratibha.net



**(43-48) :** కింది పద్యాన్ని చదవండి. **43** నుండి **48** వ ప్రశ్నల వరకు సరియైన సమాధానాలను గుర్తించండి.

నీ సతి పెక్కు గల్ములిడ । నేర్పరి లోకము కల్మషంబుగా
నీ సుత సేయు బావనము । నిర్మిత కార్య ధురీణ దక్షుడై
నీ సుతుడిచ్చు నాయువును । నిన్ను భజించిన గల్గకుండునే
దాసుల కీప్సితార్థములు । దాశరథీ కరుణా పయోనిధీ.

**43.** కల్మి అనే పదానికి అర్థం

(1) మోక్షం

(2) ధర్మం

(3) సంపద

(4) కోరిక

**44.** ఇది ఏ వృత్త పద్యం

(1) శార్దూలము

(2) మత్తేభము

(3) చంపకమాల

(4) ఉత్పలమాల

**45.** 'నీ సుత సేయు బావనము ।' అనే పాద భాగంలో 'సుత' ఎవరు?

(1) గంగ

(2) పార్వతి

(3) సీత

(4) లక్ష్మి

**46.** 'నీ సుతు డిచ్చు నాయువును ।' ఇందు కవి ఎవరి నుద్దేశించి చెప్తున్నాడు.

(1) శ్రీరాముడు

(2) ఈశ్వరుడు

(3) మన్మథుడు

(4) బ్రహ్మ

**47.** ఈ శతక పద్య రచయిత

(1) గోపన్న

(2) వేమన

(3) బద్దెన

(4) ధూర్జటి

**48.** 'ఈప్సితార్థములు' విడదీసి రాస్తే

(1) ఈప్సిత్ + అర్థములు

(2) ఈప్సిత + అర్థములు

(3) ఈప్సిత + ఆర్థములు

(4) ఈప్సితా + అర్థములు



www.eenadupratibha.net

www.eenadupratibha.net



49. 'గౌతమీ కోకిల' గారి 'దీపావళి' ప్రసిద్ధమైన

(1) కావ్య సంకలనం

(2) కథా సంకలనం

(3) కవితా సంకలనం

(4) వ్యాస సంకలనం

50. 'పోషణ' లో ఉంది, 'దూషణ'లో లేదు
'మమత'లో ఉంది, !మమకారం'లో లేదు
'మన'లో ఉంది, 'మాట'లో లేదు
పై పొడుపు కథలోని కవి పేరు.

(1) పోతన

(2) మంచన

(3) కేతన

(4) సోమన

51. ప్రాచీన కావ్య భాషకు నేటికీ ప్రామాణికంగా భావించే వ్యాకరణ గ్రంథం

(1) ఆంధ్రశబ్ద చింతామణి

(2) అప్పకవీయము

(3) ప్రౌఢ వ్యాకరణము

(4) బాల వ్యాకరణము

52. 'సిద్ధాంత శిరోమణి' అనేగణిత శాస్త్ర గ్రంథం రచించినది

(1) కోల్‌బ్రూక్

(2) బ్రహ్మగుప్తుడు

(3) మహేశ్వరుడు

(4) భాస్కరాచార్యుడు

53. 'నీ కంఠంబు కౌగిలించి పెట్టుకొని వచ్చెదను.' ఈ వాక్యమును వ్యవహార భాషలో ఇలా రాస్తాం

(1) నీ కంఠంబు పెనవేసి పట్టుకొని వచ్చెదను

(2) నీ కంఠాన్ని కౌగిలించుకొని పట్టుకొని వస్తాను

(3) నీ కంఠము కౌగిలించి పట్టుకొని వచ్చెదను

(4) నీ కంఠంబు కౌగిలించి పట్టుకొని వస్తాను

54. వేట గాడు జింకను చూశాడు. అతడు దానిని బాణంతో కొట్టాడు. ఈ వాక్యాలను కలిపి ఒకే వాక్యంగా రాస్తే

(1) వేట గాడు జింకను చూసి అతడు దానిని బాణంతో కొట్టాడు.

(2) వేట గాడు జింకను చూసి అతడు బాణంతో కొట్టాడు.

(3) వేట గాడు జింకను చూసి బాణంతో కొట్టాడు.

(4) వేట గాడు జింకను చూశాడు దానిని బాణంతో కొట్టాడు.

www.eenadupratibha.net



55. విద్యార్థుల సంపూర్ణ మూర్తి మత్వాన్ని అభివృద్ధి చేసేది

(1) వార్షిక ప్రణాళిక

(2) విద్యా ప్రణాళిక

(3) సహపాఠ్య ప్రణాళిక

(4) పాఠ్య ప్రణాళిక

56. నియోజన పద్ధతిని ఇలా కూడ పిలుస్తారు.

(1) చర్చా పద్ధతి

(2) కృత్యాధార పద్ధతి

(3) డాల్టన్ పద్ధతి

(4) మాంటిస్సోరి పద్ధతి

57. 'కనీస అభ్యసన స్థాయిలు' – దృష్టిలో ఉంచుకొని నీవు చేసే మూల్యాంకనం

(1) స్పష్టీకరణ మూల్యాంకనం

(2) నిరంతర మూల్యాంకనం

(3) సామర్థ్యాధారిత మూల్యాంకనం

(4) లక్ష్యాత్మక మూల్యాంకనం

58. త్రిపార్శ్వ ఉపకరణాలను ఉపయోగించి బోధించే సందర్భంలో నీవు ఉపయోగించే ఉపకరణాలు.

(1) తోలు బొమ్మలు

(2) మెరుపు అట్టలు

(3) వ్యంగ్య చిత్రాలు

(4) ఛాయాచిత్రాలు

59. ముఖ యంత్రంలో ధ్వని పుట్టే పైభాగాలను ఇలా అంటారు.

(1) జిహ్వ

(2) ప్రయత్నం

(3) కరణం

(4) స్థానం

60. ఒక్క గుక్కలో ఒక సారి అర్థవంతంగా ఉచ్చరించ గల పద సముదాయాన్ని ఇలా అంటారు.

(1) తిరోగమన వాఙ్మయసమితి

(2) పురోగమన వాఙ్మయసమితి

(3) వాఙ్మితి

(4) నయనసమితి



www.eenadupratibha.net

www.eenadupratibha.net



## PART-III
## LANGUAGE - II : ENGLISH

**61.** It was warm, so I ...... my coat. (take) Fill in the blank with the correct form of the word given in the bracket.

(1) am taking
(2) have taken
(3) was taking
(4) took

**62.** The hotel was surprisingly cheap. I expected it to be ........... (expensive). [Complete the sentence choosing the suitable alternative].

(1) so expensive
(2) the most expensive
(3) more expensive
(4) most expensive

**63.** You are not going out today, ..............? Complete the sentence with the right question tag.

(1) are you
(2) aren't you
(3) do you
(4) don't you

**64.** She saw me. The negative form of the sentence is ...............

(1) She is not seen me.
(2) She don't see me.
(3) She didn't see me.
(4) She doesn't see me.

**65.** Choose the appropriate question to get the reply, 'I am from Delhi'.

(1) Where are you from?
(2) Where you are from?
(3) From where do you come?
(4) Where do you from?

**66.** There is a small park ........... the top of the hill. Fill in the blank with the correct preposition.

(1) to
(2) at
(3) in
(4) on

**67.** Abdulla has bought a <u>story</u> book. The part of speech of the underlined word is .

(1) a verb
(2) an adverb
(3) an adjective
(4) a noun

**68.** Bittu said to himself, 'I am going to <u>obey</u> my parents.' He realized the importance of .......... parents and started doing things at the right time. Fill in the blank choosing the suitable word.

(1) disobeying
(2) obedient
(3) obedience
(4) obeying

**69.** Wheat and rice are <u>mere</u> grass seeds The word 'mere' means

(1) only
(2) cheap
(3) costly
(4) best

www.eenadupratibha.net



70. Identify the correct form of the adverb to fill in the blank.

I have told you ............

(1) many many times

(2) twice

(3) two times

(4) one time

71. Choose the set of words which are in the alphabetical order.

(1) Celebration, celebrity, centimeter, center

(2) Celebration, celebrity, center, centimeter

(3) Center, centimeter, celebrity, celebration

(4) Celebrity, centimeter, celebration, center

72. 'The heading' in writing a letter includes

(1) the writer's address

(2) the greeting

(3) the writer's address and the date

(4) the address of the person to whom you are writing

73. You can borrow the money ............ Complete the sentence choosing the correct answer.

(1) while you pay it back as soon as possible

(2) however you pay it back as soon as possible

(3) unless you pay it back as soon as possible

(4) if you pay it back as soon as possible

74. for / I've caused / I'm sorry / any trouble. Identify the correct order of the words to make a meaningful sentence.

(1) I'm sorry for any trouble I've caused.

(2) I'm sorry I've caused for any trouble.

(3) I've caused trouble I'm sorry for any.

(4) I've caused trouble for I'm sorry.

75. Choose the word with the correct spelling.

(1) hapenned

(2) happenned

(3) hapened

(4) happened

www.eenadupratibha.net

www.eenadupratibha.net



**(76-79) : Fill in each of the numbered blanks in the following passage with the most suitable word out of the alternatives (below the passage) given against each number.**

A lion, an ass and a fox .......(76)......... hunting and caught a deer. The ass divided it .......(77)......... three equal parts. This .......(78).........the lion, .......(79).........felt he was entitled to more than his partners. He rushed at the ass and killed him.

**76.** (1) go
(2) goes
(3) went
(4) gone

**77.** (1) in
(2) to
(3) with
(4) into

**78.** (1) angered
(2) overjoyed
(3) confused
(4) frightened

**79.** (1) which
(2) who
(3) when
(4) where

www.eenadupratibha.net

www.eenadupratibha.net



**(80-84) :** Read the passage carefully and answer the questions given below it.

One day, a woman approached Gandhi with a strange request. Her daughter was excessively fond of sweets and she wanted Gandhi to persuade the girl to reduce her intake.

"She won't listen to me. But she will listen to you," said the mother.

Gandhi patted the little girl on her cheek, smiled and asked her mother to come back three weeks later.

Three weeks later, the woman came back with her little girl. Gandhi, the affectionate soul he was, made her sit on his lap. He told her she should listen to her mother and eat fewer sweets, as too many were bad for her health. The girl promised to cut down on sweets. The mother was relieved and thanked Gandhi.

"But why didn't you tell her this three weeks ago when I first brought her?" she asked curiously.

"I couldn't," explained Gandhi smiling.

"Three weeks ago, I too was addicted to sweets."

**80.** The woman brought her daughter to Gandhi because

(1) her daughter wanted to see Gandhi

(2) she wanted her daughter to see Gandhi

(3) Gandhi wanted to see her daughter

(4) her daughter wouldn't listen to her but she would listen to Gandhi

**81.** One day, a woman approached Gandhi with a strange request. The strange request was

(1) to ask Gandhi to eat sweets

(2) to help her stop eating sweets

(3) to tell her daughter to reduce eating sweets

(4) to tell her daughter to eat sweets

**82.** Gandhi asked the woman to come back three weeks later because

(1) Gandhi was also addicted to sweets

(2) Gandhi wanted to teach the woman a lesson

(3) Gandhi wanted the girl to learn it by herself

(4) Gandhi wanted to find the solution from somebody

**83.** Gandhi told the girl

(1) to eat more sweets

(2) not to eat any sweets

(3) to eat fewer sweets

(4) to be affectionate to her mother

**84.** The word 'approached' in this passage means

(1) brought to

(2) came to

(3) told

4) asked

www.eenadupratibha.net



85. The test-item, 'matching of sentences with pictures' tests the

(1) reading skill

(2) writing skill

(3) speaking skill

(4) listening skill

86. Identify the minimal pair.

(1) put - but

(2) sip - sheep

(3) sip - ship

(4) seat - sheep

87. Tongue twisters can be used effectively to improve

(1) pronunciation

(2) vocabulary

(3) grammar

(4) spelling

88. A structural drill can be useful in remedying the frequently occuring errors concerned with

(1) pronunciation of words

(2) vocabulary

(3) spellings

(4) subject-verb agreement and tense forms

89. One of the features of the 'Direct method' is

(1) teaching of vocabulary items in the form of word lists

(2) classroom activities are carried out only in the target language

(3) use of mother tongue only by the teacher in the classroom

(4) translation of sentences of texts

90. The technique 'skimming' in silent reading means

(1) locating the keywords of the passage

(2) reading the passage word by word

(3) reading the whole passage rapidly to get the gist of the passage

(4) reading the whole passage slowly to get the details of the passage

www.eenadupratibha.net

www.eenadupratibha.net



## PART-IV
## MATHEMATICS

**91.** The value of $0.\overline{2}+0.\overline{23}$ is

$0.\overline{2}+0.\overline{23}$ యొక్క విలువ

(1) $0.\overline{25}$

(2) $0.4\overline{5}$

(3) $0.\overline{43}$

(4) $0.\overline{45}$

**92.** If in a garden, $\frac{3}{8}$ part is coconut trees and $\frac{1}{8}$ part is mango trees, then the remaining part is

ఒక తోటలో $\frac{3}{8}$ వంతు కొబ్బరి చెట్లు, $\frac{1}{8}$ వంతు మామిడి చెట్లు ఉన్నచో, మిగిలిన చెట్ల భాగము

(1) $\frac{5}{8}$

(2) $\frac{4}{8}$

(3) $\frac{3}{8}$

(4) $\frac{2}{8}$

**93.** If 6 kgs of mangoes cost is Rs. 84, then the cost of $7\frac{1}{2}$ kgs of mangoes is ............... (in Rs.).

6 కి.గ్రా. మామిడి పండ్ల వెల 84 రూ॥ అయిన, $7\frac{1}{2}$ కి.గ్రా. మామిడి పండ్ల వెల (రూపాయలలో)

(1) 106

(2) 107

(3) 105

(4) 108

**94.** If Ramya is 15 years old and her mother is 40 years old, then the ratio of their ages is ....

రమ్య వయస్సు 15 సం॥లు. వాళ్ళ అమ్మ వయస్సు 40 సం॥లు అయిన వారి వయస్సుల నిష్పత్తి.

(1) 2 : 8

(2) 3 : 8

(3) 5 : 8

(4) 8 : 3

**95.** One of the following is an irrational number.

ఈ క్రింది సంఖ్యలలో అకరణీయ సంఖ్య

(1) $1.\overline{5}$

(2) 1.5

(3) $\sqrt{5}$

(4) $\sqrt{4}$

96. If $\sqrt{2}=1.414$, then the value of $\sqrt{8}$ is

$\sqrt{2}=1.414$ అయిన, $\sqrt{8}$ యొక్క విలువ.

(1) 8.148
(2) 6.288
(3) 2.238
(4) 2.828

97. The area and length of a rectangle are 90 sq. cms and 15 cms respectively. Then its breadth is ........ (in cm).

ఒక దీ.చ॥. యొక్క వైశాల్యము మరియు పొడవులు వరుసగా 90 చ.సెం.మీ. మరియు 15 సెం.మీ. అయిన దాని వెడల్పు (సెంటిమీటర్లలో)

(1) 5
(2) 10
(3) 6
(4) 9

98. In a bar graph, the items of the data are represented by the following.

(1) triangles
(2) circles
(3) rectangles
(4) squares

కమ్మీ రేఖాచిత్రంలో దత్తాంశవిలువలు ఈ క్రింది విధంగా సూచించబడతాయి.

(1) త్రిభుజములు
(2) వృత్తములు
(3) దీర్ఘ చతురస్రములు
(4) చతురస్రములు

99. If 36 men can do a piece of work in 12 days, then the number of days required to complete the same work by 9 men are........... (in days).

36 మంది ఒక పనిని 12 రోజులలో చేయగలిగినచో, అదే పనిని 9 మంది చేయుటకు పట్టు రోజులు

(1) 60 (2) 48
(3) 36 (4) 24

100. The number of end points that a line segment has is

ఒక రేఖాఖండానికి గల తుదిబిందువుల సంఖ్య

(1) 4 (2) 3
(3) 2 (4) 1

101. If 3, 7, 9, $x$ are in proportion, then the value of '$x$' is

3, 7, 9, $x$ సంఖ్యలు అనుపాతములో ఉన్న, '$x$' విలువ.

(1) 63 (2) 12
(3) 21 (4) 10

102. If two numbers have no common factor other than '1', then those numbers are

(1) even numbers
(2) composite numbers
(3) coprimes
(4) twin primes

రెండు సంఖ్యలకు '1' తప్ప ఉమ్మడికారణాంకములు లేనిచో, ఆ సంఖ్యలు

(1) సరి సంఖ్యలు
(2) సంయుక్త సంఖ్యలు
(3) పరస్పర ప్రధాన సంఖ్యలు
(4) కవల ప్రధాన సంఖ్యలు

www.eenadupratibha.net



**103.** One of the following angles that represents one complete rotation is

ఈ క్రింది వానిలో ఒక పూర్తి భ్రమణమును సూచించు కోణము

(1) $0^0$

(2) $90^0$

(3) $360^0$

(4) $180^0$

**104.** Area of a square is 1225 sq. mts. Then its perimeter is ...... (in mts.).

ఒక చతురస్రము యొక్క వైశాల్యము 1225 చ.మీ. అయిన, దాని చుట్టుకొలత (మీటర్లలో)

(1) 200

(2) 140

(3) 120

(4) 100

**105.** The following point is not considered while drawing a bar graph.

కమ్మీరేఖాచిత్రం గీయుటలో ఈ క్రింది విషయం పరిగణనలోనికి తీసుకోబడదు.

(1) area of the bars

(2) base line

(3) height

(4) width

(1) కమ్మీల వైశాల్యము

(2) ఆధారరేఖ

(3) ఎత్తు

(4) వెడల్పు

**106.** If the cost price of an article is Rs. 640 and selling price is Rs. 680, then the percentage of profit is

ఒక వస్తువు యొక్క కొన్న వెల రు॥ 640, అమ్మిన వెల 680 రు॥ అయిన, లాభశాతము.

(1) $6\frac{1}{2}$

(2) $5\frac{1}{4}$

(3) $6\frac{1}{4}$

(4) $7\frac{1}{4}$

**107.** If the measure of an angle is $180^0$, then it is called

(1) a straight angle

(2) a complete angle

(3) an obtuse angle

(4) an acute angle

ఒక కోణము కొలత $180^0$ లు అయిన, దానిని ఈ విధంగా పిలుస్తాము

(1) సరళ కోణము

(2) సంపూర్ణ కోణము

(3) అధిక కోణము

(4) అల్ప కోణము

**108.** To make 1515 as a perfect square, the least positive number that is to be added is ........

1515 సంపూర్ణవర్గం అవడానికి, కలుపవలసిన కనిష్ఠ ధనసంఖ్య

(1) 8

(2) 7

(3) 6

(4) 5

www.eenadupratibha.net



**109.** The greatest number that divides 370 and 514 leaving a remainder 10 is

370, 514 లను 10 శేషము వచ్చునట్లు భాగించే గరిష్ఠ సంఖ్య

(1) 32

(2) 14

(3) 12

(4) 72

**110.** The total weight of two pots is $5\frac{3}{4}$ kgs. If the weight of one pot is $2\frac{1}{4}$ kg, then the weight of the second pot is ....... (in kgs).

రెండు కుండల బరువు $5\frac{3}{4}$ కి.గ్రా., వానిలో ఒక కుండ బరువు $2\frac{1}{4}$ కి.గ్రా. అయిన రెండవ కుండ బరువు. (కిలోగ్రాములలో)

(1) $3\frac{1}{2}$

(2) $2\frac{1}{4}$

(3) $3\frac{1}{4}$

(4) $2\frac{3}{4}$

**111.** The greatest common divisor of 60 and 165 is ........

60, 165 సంఖ్యల యొక్క గరిష్ఠసామాన్య భాజకము

(1) 15

(2) 20

(3) 165

(4) 60

**112.** If the difference between a pair of prime numbers is 2, then they are

(1) composite numbers

(2) odd numbers

(3) twin primes

(4) coprimes

రెండు ప్రధాన సంఖ్యల మధ్య భేదము 2, అయిన ఆ సంఖ్యలను ఈవిధంగా పిలుస్తాము.

(1) సంయుక్త సంఖ్యలు

(2) బేసి సంఖ్యలు

(3) కవల ప్రధాన సంఖ్యలు

(4) పరస్పర ప్రధాన సంఖ్యలు

**113.** If $\frac{1}{2}A = \frac{1}{3}B$, then $A : B$ is

$\frac{1}{2}A = \frac{1}{3}B$ అయిన, $A : B$ విలువ

(1) 3 : 2

(2) $\frac{1}{3} : \frac{1}{2}$

(3) 3 : 1

(4) 2 : 3

**114.** If the area of a square is 4 hectares, then the length of its side is ......... (in mts.).

ఒక చతురస్రము యొక్క వైశాల్యము 4 హెక్టార్లు అయిన దాని భుజము పొడవు (మీటర్లలో)

(1) 400

(2) 300

(3) 200

(4) 100

www.eenadupratibha.net



**115.** 'Originality' relates to
(1) cultural value
(2) disciplinary value
(3) aesthetic value
(4) social value

'ఉపజ్ఞత' దీనికి సంబంధించినది.
(1) సాంస్కృతిక విలువ
(2) క్రమశిక్షణా విలువ
(3) కళాత్మక విలువ
(4) సామాజిక విలువ

**116.** One of the following is useful to depict certain diagrams and results.
(1) Pegboard
(2) Geoboard
(3) Flannel board
(4) Blackboard

ఈ క్రింది వానిలో ఒకటి నిర్దిష్టమైన పటములను, ఫలితాలను ప్రదర్శించుటకు ఉపయోగించునది
(1) పెగ్ బోర్డ్
(2) జియో బోర్డ్
(3) ఫ్లానల్ బోర్డ్
(4) నల్ల బల్ల

**117.** Most of the teaching aids prepared for the lesson are used during this step.
(1) generalization
(2) recapitulation
(3) introduction
(4) presentation

పాఠ్యబోధన కొరకు తయారుచేయబడిన బోధనోపకరణములలో ఎక్కువ ఈ సోపానములో ఉపయోగించ బడతాయి.
(1) సాధారణీకరణము
(2) పునర్విమర్శ
(3) ఉపోద్ఘాతము
(4) విషయ విశదీకరణము

**118.** The first international mathematical olympiad was held at
(1) Norway
(2) Brazil
(3) Romania
(4) Moscow

మొదటి అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్ నిర్వహించిన దేశము
(1) నార్వే
(2) బ్రెజిల్
(3) రుమేనియా
(4) మాస్కో

**119.** The objective 'synthesis' belongs to the following :
(1) emotional development domain
(2) cognitive domain
(3) psychomotor domain
(4) affective domain

'సంశ్లేషణ' అను లక్ష్యము దీనికి చెందినది.
(1) ఉద్వేగ వికాస రంగం
(2) జ్ఞానాత్మక రంగము
(3) మానసిక చలనాత్మక రంగం
(4) భావావేశరంగము

**120.** Mathematics is not the subject of
(1) description
(2) generalizing
(3) analyzing
(4) reasoning

గణిత శాస్త్రము ఈ విషయానికి సంబంధించినది కాదు
(1) వర్ణనాత్మకము
(2) సామాన్యీకరణము
(3) విశ్లేషణము
(4) తార్కికము

www.eenadupratibha.net



## PART-V
## ENVIRONMENTAL STUDIES

**121.** 'Ikebana' is

(1) decoration with fruits and seeds

(2) decoration with leaves

(3) arrangement of flowers

(4) arrangement of fruits

'ఇకేబానా' అనగా

(1) ఫలాలు, విత్తనాలతో అలంకరణ

(2) ఆకులతో అలంకరణ

(3) పుష్పాల అమరిక

(4) ఫలాల అమరిక

**122.** The endosperm that contains the reserve food material forms due to the fusion between

(1) secondary nucleus and egg nucleus

(2) tube nucleus and egg nucleus

(3) egg nucleus and male nucleus

(4) secondary nucleus and male nucleus

ఆహారాన్ని నిల్వఉంచే అంకురచ్ఛదము వీటికలయిక వలన ఏర్పడును.

(1) ద్వితీయ కేంద్రకము మరియు అండ కేంద్రకము

(2) నాళ కేంద్రకము మరియు అండ కేంద్రకము

(3) అండ కేంద్రకము మరియు పురుష కేంద్రకము

(4) ద్వితీయ కేంద్రకము మరియు పురుష కేంద్రకము

**123.** In the costal region, the farmers are advised to grow

(1) plantain, orchids, palm trees

(2) cashew nut, sugarcane, coconut

(3) casuarina, turmeric, sugarcane

(4) casuarina, cashew nut, orchids

సముద్ర తీరప్రాంత రైతులు వీటిని పెంచాలని సలహా

(1) అరటి, ఆర్కిడ్స్, తాటి చెట్లు

(2) జీడిమామిడి, చెరకు, కొబ్బరి

(3) సరుగుడు, పసుపు, చెరకు

(4) సరుగుడు, జీడిమామిడి, ఆర్కిడ్స్

**124.** When the mixture of solutions of copper sulphate and sodium hydroxide is added to milk in a test tube, the milk turns violet. This indicates that the milk contains

(1) vitamins

(2) minerals

(3) proteins

(4) fats

ఒక పరీక్ష నాళికలోని పాలకు కాపర్ సల్ఫేట్ మరియు సోడియం హైడ్రాక్సైడ్‌ల మిశ్రమ ద్రావణాన్ని చేర్చిన పాలు ఊదారంగుకు మారినవి. ఇది పాలలో ఇవి యున్నవని సూచిస్తున్నది.

(1) విటమినులు

(2) ఖనిజలవణాలు

(3) మాంసకృత్తులు

(4) క్రొవ్వులు

**125.** Igloos are found in the
(1) Iceland
(2) Japan
(3) Kashmir valley
(4) polar region

'ఇగ్లూ'లను ఇక్కడ చూడవచ్చు
(1) ఐస్‌లాండ్
(2) జపాను
(3) కాశ్మీరు లోయ
(4) ధృవ ప్రాంతము

**126.** Those who cannot swim and drown in water die because of
(1) pressure of water
(2) excess intake of $CO_2$
(3) lack of air
(4) excess intake of water

ఈత రానివారు నీట మునిగినప్పుడు చనిపోతారు. ఎందుకంటే ........
(1) నీటి పీడనం వలన
(2) $CO_2$ ను అధికంగా తీసుకోవడం వలన
(3) గాలి లేక పోవడం వలన
(4) నీటిని అధికంగా త్రాగడం వలన

**127.** 'Springs' are
(1) the water sources in the oases of deserts
(2) the water sources in the deeper layers of the earth
(3) the water streams during the spring season
(4) the water sources below the upper layers of the earth

చెలములు/ఊటలు అనునవి
(1) ఎడారులలోని ఒయాసిస్‌లోని నీటి వనరులు
(2) భూమి లోతు పొరలలోని నీటి వనరులు
(3) వర్షాకాలంలోని నీటి ప్రవాహాలు
(4) నేల పై పొరకు దిగువనవుండే నీటి వనరులు

**128.** Pick out the biggest animal.
(1) Giraffe
(2) Camel
(3) Blue whale
(4) Elephant

అతి పెద్ద జంతువును తెల్పండి
(1) జిరాఫీ
(2) ఒంటె
(3) నీలి తిమింగలము
(4) ఏనుగు

**129.** The longitude that passes through Greenwich near London is
(1) '180' degree longitude
(2) '90' degree longitude
(3) '45' degree longitude
(4) '0' degree longitude

లండన్ సమీపంలోని గ్రీన్విచ్ గుండా పోయే రేఖాంశము
(1) $180^0$ రేఖాంశము
(2) $90^0$ రేఖాంశము
(3) $45^0$ రేఖాంశము
(4) $0^0$ రేఖాంశము

**130.** 82½ degrees East longitude determines the Indian standard time. This longitude runs very close to
(1) Kakinada
(2) Varanasi
(3) Mumbai
(4) Delhi

$82\frac{1}{2}^0$ తూర్పు రేఖాంశము భారత దేశ ప్రామాణిక కాలాన్ని నిర్ణయిస్తుంది. ఈ రేఖాంశం దీనికి అతిసమీపంగా పోతుంది
(1) కాకినాడ
(2) వారణాశి
(3) ముంబాయి
(4) ఢిల్లీ

www.eenadupratibha.net

www.eenadupratibha.net



**131.** The Dilwara Jain temples are in
(1) Rajasthan
(2) Tamil Nadu
(3) Punjab
(4) Haryana

దిల్వారా జైన్ దేవాలయాలు ఇక్కడ ఉన్నాయి.
(1) రాజస్థాన్
(2) తమిళనాడు
(3) పంజాబ్
(4) హర్యానా

**132.** The second fastest animal in the world is the
(1) Krishna Jinka
(2) cheetah
(3) rhinoceros
(4) rabbit

ప్రపంచంలో రెండవ అత్యంత వేగవంతమైన జంతువు
(1) కృష్ణజింక
(2) చిరుతపులి
(3) ఖడ్గమృగం
(4) కుందేలు

**133.** After Independence, the committee that recommended the Panchayat Raj system was
(1) Bhansarilal Jawahar committee
(2) Malcam Adiseshayya committee
(3) Yashwant Rai committee
(4) Balwant Rai Mehta committee

స్వాతంత్ర్యానంతరం, పంచాయితీ రాజ్య వ్యవస్థను సూచించిన కమిటీ
(1) బన్సారీలాల్ జవహార్ కమిటీ
(2) మాల్కమ్ ఆదిశేషయ్య కమిటి
(3) యశ్వంత్ రాయ్ కమిటీ
(4) బల్వంత రాయ్ మెహతా కమిటీ

**134.** 'Bali' is the name of
(1) a script in the Vedic period
(2) a tax in the early Vedic civilization
(3) a kind of dance in the prehistoric period
(4) the army chief of the tribe

'బలి' దీని పేరు
(1) వేదకాలం నాటి ఒక లిపి
(2) తొలి వేదకాలపు పన్ను
(3) పూర్వ చారిత్రక యుగపు ఒక రకమైన నృత్యము
(4) ఒక తెగ యొక్క ముఖ్య సైనికాధికారి

**135.** An example of monolithic construction is the
(1) Qutub Minar
(2) Aalai Darwaza
(3) Temples of Mahabalipuram
(4) Sanchi Stoopa

ఏకశిలా నిర్మాణమునకు ఉదాహరణ
(1) కుతుబ్ మీనార్
(2) అలయ్ దర్వాజా
(3) మహాబలిపురం దేవాలయాలు
(4) సాంచి స్థూపము

**136.** 'Thriratna' principles belong to
(1) Idealism
(2) Zudaism
(3) Jainism
(4) Buddhism

'త్రిరత్న' సిద్ధాంతాలు దీనికి చెందును
(1) ఆదర్శవాదం
(2) జుడాయిజం
(3) జైన మతం
(4) బౌద్ధ మతం

www.eenadupratibha.net



**137.** The discovery of the wheel was in the

(1) old Stone age

(2) the age of metals

(3) later stone age

(4) Neolithic age

'చక్రం' ఎప్పుడు కనుగొన బడినది.

(1) పాతరాతి యుగం

(2) లోహ యుగం

(3) మధ్య శిలాయుగం

(4) నవీన శిలాయుగం

**138.** The inscription, 'Satyameva Jayathe' on the national emblem is in

(1) Prakrutik script

(2) Sanskrit script

(3) Devanagari script

(4) Dravidian script

జాతీయ చిహ్నము పైనున్న 'సత్యమేవ జయతే' -ఈ లిపిలో వ్రాయబడినది.

(1) ప్రాకృతిక లిపి

(2) సంస్కృత లిపి

(3) దేవనాగరి లిపి

(4) ద్రావిడ లిపి

**139.** The Declaration of Human Rights was accepted by the UNO on

(1) 26th January, 1950

(2) 12th October, 1949

(3) 10th December, 1948

(4) 10th December, 1946

UNO చే మానవ హక్కుల ప్రకటన ఆమోదించ బడిన తేదీ

(1) 26 జనవరి, 1950

(2) 12 అక్టోబరు, 1949

(3) 10 డిసెంబరు, 1948

(4) 10 డిసెంబరు, 1946

**140.** The Central Information Commissioner for the Right to Information Act will be appointed by the

(1) Supreme Court Chief Justice

(2) President of India

(3) majority members of the Parliament

(4) Prime Minister of India

సమాచార హక్కు చట్టానికి సంబంధించి కేంద్ర సమాచార కమీషనర్ ను నియమించే వారు.

(1) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

(2) భారత రాష్ట్రపతి

(3) పార్లమెంటు సందలి మెజార్టీ పార్టీ సభ్యులు

(4) భారత ప్రధాన మంత్రి

www.eenadupratibha.net



**141.** A boy has to pick up a pot from the ground. The joint that helps his movement is the

(1) pivot joint

(2) gliding joint

(3) ball-and-socket joint

(4) hinge joint

ఒక బాలుడు ఒక కుండను నేలనుండి పైకి తీయవలసి ఉన్నది. అతని కదలికలో అతనికి ఉపయోగపడే కీలు

(1) బొంగరపు కీలు

(2) జారెడు కీలు

(3) బంతిగిన్నె కీలు

(4) మడతబందు కీలు

**142.** Tartaric acid is used for first aid to wash the affected part of the victim who suffers from

(1) dog bite

(2) snake bite

(3) scorpion bite

(4) insect bite

దీనివలన ఎవరైతే బాధపడు చున్నారో, ఆ బాధితుని ప్రభావిత మైన భాగాన్ని టార్టారిక్ ఆమ్లము నుపయోగించి ప్రథమ చికిత్స చేస్తారు.

(1) కుక్క కాటు

(2) పాము కాటు

(3) తేలు కాటు

(4) కీటకము కాటు

**143.** The role of the 'family' related to its country is

(1) to provide money and lands to children for a better life

(2) to prepare children as responsible citizens of the nation and the society

(3) to provide a successful career for children

(4) to prepare children for future life

దేశానికి సంబంధించి 'కుటుంబం' పాత్ర

(1) పిల్లలమేలైన జీవితం కోసం ధనము, భూములను ఏర్పరచుట

(2) జాతికి, సమాజానికి బాధ్యతగల పౌరులుగా పిల్లలను సంసిద్ధులను చేయుట

(3) పిల్లలకు జయప్రదమైన భవితను కలిగించుట

(4) పిల్లలను భావిజీవితానికి సంసిద్ధులను చేయుట

**144.** Abhinav Bhindra won a gold medal at the Beijing Olympics, 2008 in

(1) Chess

(2) Rifle shooting

(3) Weight lifting

(4) Tennis

బీజింగ్‌లో జరిగిన 2008 ఒలంపిక్స్ నందు అభినవ్ భింద్రా దీనిలో బంగారు పతకం సాధించాడు.

(1) చదరంగం

(2) రైఫిల్ షూటింగ్

(3) బరువులు ఎత్తడం

(4) టెన్నిస్

www.eenadupratibha.net



## METHODOLOGY

145. The behavioral modification in the student is due to rapport between a student and the content. This rapport is possible by

(1) evaluating the learning outcome
(2) learning experiences
(3) questioning
(4) teaching

విద్యార్థిలో ప్రవర్తనా పరివర్తనలు విద్యార్థి మరియు విషయముల మధ్య సత్సంబంధాల వలన కలుగును. ఇది దీనివలన సాధ్యము

(1) అభ్యసనా ఫలితాలను మూల్యాంకనము చేయుట
(2) అభ్యసనానుభవాలు
(3) ప్రశ్నించుట
(4) బోధన

146. The students observe the morphological differences between two plants of the same species. The reason can be well understood with the knowledge of

(1) Taxonomy
(2) Morphology
(3) Geography
(4) History

విద్యార్థులు ఒకే జాతికి చెందిన రెండు మొక్కలలో బాహ్య నిర్మాణంలోని తేడాలను పరిశీలించారు. దీనికి కారణాన్ని ఈ జ్ఞానాంశంలో బాగా అవగాహన చేసుకుంటారు

(1) అంతర్నిర్మాణ శాస్త్రం
(2) బాహ్యస్వరూప శాస్త్రం
(3) భూగోళశాస్త్రం
(4) చరిత్ర

147. The example for a contrived learning experience is

(1) field trips
(2) three dimensional models
(3) lab experiments
(4) Television

ప్రాతినిధ్య అభ్యసనానుభవానికి ఉదాహరణ

(1) క్షేత్ర పర్యటనలు
(2) త్రిపరిమాణాత్మక నమూనాలు
(3) ప్రయోగశాల ప్రయోగాలు
(4) టెలివిజన్

148. An example for a 'Fact' is

(1) cell is the structural and functional unit of an organism
(2) pollination takes place in grass plants through air
(3) based on their state, substances are of 3 types
(4) the sun rises in the East

'యదార్థమును'కు ఉదాహరణ

(1) జీవకణము జీవి యొక్క నిర్మాణాత్మక మరియు క్రియాత్మక ప్రమాణము
(2) గడ్డిజాతి మొక్కలలో పరాగ సంపర్కము గాలి ద్వారా జరుగును
(3) పదార్థములు వాటి స్థితిని బట్టి 3 రకములు
(4) సూర్యుడు తూర్పున ఉదయించును

www.eenadupratibha.net



**149.** A teacher wishes to conduct a unit test for Class IV children. For that, first he has to prepare the following weightage tables.

(1) content, type of test items and units

(2) test items, content, objectives, units and sub-units

(3) objectives, units, content, difficulty level

(4) objectives, content, type of test items, difficulty level

ఒక ఉపాధ్యాయుడు 4 వ తరగతి విద్యార్థులకు ఒక యూనిట్ పరీక్ష నిర్వహించాలని భావించాడు. దాని కొరకు మొదటగా అతడు సిద్ధపరచవలసిన భారత్వ పట్టికలు

(1) విషయము, పరీక్షాంశముల రకము మరియు ప్రమాణాలు

(2) పరీక్షాంశములు, విషయము, లక్ష్యములు, ప్రమాణములు, ఉపప్రమాణములు

(3) లక్ష్యములు, ప్రమాణములు, విషయము, కాఠిన్యతా స్థాయి

(4) లక్ష్యములు, విషయము, పరీక్షాంశాల రకము, కాఠిన్యతా స్థాయి

**150.** Students of Class V went to a field-trip and brought some plant twigs, animals, stones and soil samples. They kept them in their school laboratory. This is a skill of

(1) recording and drawing

(2) locating and manipulation

(3) collection and preservation

(4) reporting and observation

5 వ తరగతి విద్యార్థులు క్షేత్రపర్యటనకు వెళ్ళి కొన్ని మొక్కల కొమ్మలు, జంతువులు, రాళ్ళు, మట్టి నమూనాలను తెచ్చిరి. వారు వాటిని పాఠశాల ప్రయోగశాలలో ఉంచిరి. ఈ నైపుణ్యము

(1) నమోదు చేయుట మరియు పటములు గీయుట

(2) గుర్తించుట మరియు హస్త లాఘవము

(3) సేకరించుట మరియు భద్రపరచుట

(4) నివేదించుట మరియు పరిశీలించుట